ప్రజాశక్తి
బుధవారం 11 డిసెంబర్ 2024
5
అనంతపురం



ల్యాండ్‌మైన్ పేలి

జవాన్ వీరమరణం

◆ జమ్ముకాశ్మీర్‌లో ఘటన
◆ మృతుని స్వస్థలం ప్రకాశం జిల్లా మార్కాపురం
◆ ప్రస్తుతం నార్పలలో నివాసం
◆ గురువారం నార్పలలో అంత్యక్రియలు



మృతి చెందిన జవాను సుబ్బయ్య (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-నార్పల

ల్యాండ్‌మైన్ పేలి ఓ వీర జవాను వీరమరణం పొందాడు. జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఈ ఘటనలో నార్పలలో నివాసం ఉంటున్న సుబ్బయ్య(32) మరణించాడు. ఇందుకు సంబంధించి పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలోని రాయిపాడు గ్రామానికి చెందిన సుబ్బయ్య భారత ఆర్మీలో జవాన్‌గా పని చేస్తున్నాడు. ఈయన అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రం గవ్వల వీధికి చెందిన గవ్వల రామకష్ణ కూతురు లీలావతిని పదేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వివాహ అనంతరం ఆయన ఉద్యోగం రిత్యా భార్యాపిల్లల్ని నార్పలలో ఉంచాడు. సోమవారం మధ్యాహ్నం జమ్మూ కాశ్మీర్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో అక్కడ ల్యాండ్ మైన్ పేలింది. ఈ ఘటనలో సుబ్బయ్య తీవ్రంగా గాయపడి వీరమరణం పొందారు. సుబ్బయ్యకు భార్య లీలావతి 5వ తరగతి చదువుతున్న కుమారుడు నిఖిల్, 4వ తరగతి చదువుతున్న కుమార్తె లాస్య ఉన్నారు. నార్పలలో ఉంటున్న జవాన్ సుబ్బయ్య ఆ ప్రాంతవాసులందరికీ సుపరిచితుడు. సెలవుల్లో ఇంటికి వచ్చిన సమయంలో స్థానికులందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించేవాడు. అలాంటి వ్యక్తి ల్యాండ్‌మైన్ పేలి మరణించడంతో ఒక్కసారిగా ఆ ప్రాంత ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.

రేపు అంత్యక్రియలు

జవాన్ సుబ్బయ్య అంత్యక్రియలను బుధవారం నాడు నార్పలలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులతో పోలీసులు మాట్లాడారు. సుబ్బయ్య తల్లి, భార్యతో చర్చించిన అనంతరం నార్పలలోనే ఆయన అంత్యక్రియలు నిర్వహించేలా కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నార్పల మారెమ్మ గుడి సమీపంలోని వారి సొంత వ్యవసాయ భూమిలో గురువారం నాడు అంత్యక్రియలు చేయనున్నారు. ఈ ప్రదేశాన్ని మంగళవారం మధ్యాహ్నం ఎస్ఐ సాగర్ జవాన్ సుబ్బయ్య మామ రామకృష్ణ బంధువులతో కలిసి పరిశీలించారు. సుబ్బయ్య మతదేహం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు బెంగళూరు ఎయిర్ పోర్టుకు రానుంది. అక్కడనుండి రోడ్డు మార్గం ద్వారా నార్పలకు రాత్రి 9 గంటలకు వస్తుంది. గురువారం ఉదయం 9 గంటలకు సుబ్బయ్య అంత్యక్రియలు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పింఛన్ల పరిశీలన

◆ పైలెట్ ప్రాజెక్టు కింద ఉమ్మడి జిల్లాలో సర్వే
◆ మొన్న మడకశిర మండలం అమిదాలగొంది..
◆ నిన్న చియ్యేడులో సర్వే...
◆ ఏమవుతుందోనని లబ్ధిదారుల్లో గుబులు

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పింఛన్లలో ఏరివేత మొదలు పెట్టింది. ఈ మేరకు శ్యాంపుల్ సర్వేను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టింది. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి ఒక్కో జిల్లాలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేశారు. ఇందులో భాగంగా సోమవారం నాడు శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం ఆమిదాలగొంది సచివాలయం-1 పరిధిలో సర్వే నిర్వహించారు. మంగళవారం నాడు అనంతపురం జిల్లా అనంతపురం రూరల్ పరిధిలోని చియ్యేడు గ్రామంలో సర్వే చేశారు. అధికారులు బృందంగా ఏర్పడి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అర్హతలపై ప్రత్యేక యాప్‌లో 13 రకాల వివరాలను నమోదు చేశారు. సర్వే పూర్తయిన తర్వాత ఈ సమాచారాన్ని నేరుగా ప్రభుత్వానికి పంపనున్నారు. భవిష్యత్తులో అన్ని గ్రామాల్లోనూ ఈ సర్వే ఉండనున్నట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో రూరల్ మండల పరిధిలోని చియ్యేడు గ్రామంలో పింఛన్ల లబ్ధిదారుల శ్యాంపుల్ సర్వే మంగళవారం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు చియ్యేడు గ్రామంలోని పింఛనుదారులు అందరితోనూ వివరాలను సేకరించారు. కస్లర్‌కు ఇద్దరు చొప్పున బయటి ప్రాంతాల నుంచి సిబ్బందిని వేసి, యాప్‌లో వివరాలను సేకరించారు. గ్రామంలో మొత్తం 424 పింఛన్లు ఉన్నాయి. ఇందులో ఇద్దరు మృతులుకాగా, 15 మంది అందుబాటులో లేరు. తక్కిన అందరి వివరాలను సర్వే సిబ్బంది సేకరించారు. పైలెట్ ప్రాజెక్టు కావడంతో డిఆర్‌డిఎ పీడీ ఎంపిడిఒలతోపాటు, ఐకెపి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

సర్వేలో అడిగిన ప్రశ్నలు

కుటుంబానికి ఎన్ని ఎకరాల భూమి ఉంది.. ఉంటే మాగాణి ఎంత... మెట్ట ఎంత అన్న వివరాలు అడిగారు. నాలుగు చక్రాల వాహనాలున్నాయా, కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగిగానీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగానీ ఉన్నారా అన్న వివరాలను యాప్‌లో అడిగారు. సరాసరి 12 నెలల సగటు బిల్లు 300 యూనిట్లు వచ్చిందా అని కూడా అడిగారు. మున్సిపల్ ప్రాంతంలో వెయ్యి చదరపు అడుగుల కంటే ఎక్కువ ఉందా అని అడిగారు. కుటుంబంలో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారా అన్న ప్రశ్న ఉంది. దీంతోపాటు ప్రయివేటు సంస్థల్లో పనిచేస్తున్నారా అని కూడా అడగటం విశేషం. అంగవైకల్యంతో అయితే మెడికల్ వెరికేషన్ అసరా అన్నది కూడా సర్వే సిబ్బంది యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. వితంతు పింఛనయితే భర్త మరణ ధ్రువీకరణ పత్రాలను అపలోడ్ చేయాల్సి ఉంటుంది.

లబ్ధిదారుల్లో గుబులు

సామాజిక పింఛను సర్వేలోనున్న ప్రశ్నలు చూసి ఏమవుతుందోనన్న గుబులు లబ్ధిదారుల్లో కనిపిస్తోంది. అందులోనూ సర్వే సిబ్బంది కూడా ఇది సరైనదేనని ధ్రువీకరించాల్సి ఉంది. సర్వే సిబ్బంది సిఫార్సు చేస్తున్నట్టు యాప్‌లో వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. అది లేకపోతే మాత్రం పింఛన్ రద్దయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం చేసిన సర్వేలో ఎంత మంది అర్హులు... ఎంత మంది కాదన్నది స్పష్టత లేదు. యాప్‌లో పొందిపరచిన అంశాలు నేరుగా రాష్ట్ర కేంద్రానికి చేరుతాయి. అక్కడ వారు వివరాలు తెలిసే అవకాశముంది. ఆ వివరాలను బుధవారం జరిగే కలెక్టర్ల సమావేశంలో చర్చకొచ్చే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఇక్కడి సిబ్బంది మాత్రం ఈ వివరాలు తెలియలేదు.





సోమవారం నాడు శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం అమిదాలగొంది పంచాయతీ టిడి.పల్లి గ్రామ సచివాలయం-1 పరిధిలో పింఛన్ లబ్ధిదారులతో వివరాలు సేకరిస్తున్న అధికారులు



ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున

వేతనాలివ్వకపోతే ఎలా బతకాలి..!

సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-రాయదుర్గం

నెలనెలా సక్రమంగా వేతనాలు ఇవ్వకపోతే కార్మికులు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున ప్రశ్నించారు. మంగళవారం తెల్లవారుజామున పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం పురపాలక సంఘంలో పని చేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా వేతనాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే అరకొర వేతనాన్ని కూడా నెలలకొద్దీ బకాయి పెడితే ఎలా..? అని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవో 36 ప్రకారం కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ధర్నా చేస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని త్వరలోనే రెండు నెలల బకాయి వేతనాలను జమ చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాము, తిప్పేస్వామి, మల్లేష్, ఆదిలక్ష్మి, వన్నూరుస్వామి, వన్నూరమ్మ, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, నరసింహులు మరియు కార్మికులు పాల్గొన్నారు.



'అన్నదాతకు అండ'గా పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

'అన్నదాతకు అండ'గా పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

రైతాంగం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 13న చేపట్టనున్న ర్యాలీకి సంబంధించిన 'అన్నదాతకు అండగా వైసిపి' పోస్టర్లను మంగళవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల నియోజకవర్గాల వైసిపి సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో లిఫ్ట్ ఏర్పాటు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఇతర కార్యక్రమాలు, సమావేశాలలో పాల్గొనే వయోవద్ధులకు, వివిధ రకాల వికలాంగుల అవసర నిమిత్తం లిఫ్ట్ ఏర్పాటును ఏర్పాటు చేశారు. కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ మంగళవారం దానిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌కు వచ్చే వృద్ధులు, వికలాంగుల కోసం లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ తిప్పేనాయక్, కలెక్టర్ కార్యాలయం ఏఓ అలెగ్జాండర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య, ఏపీఈడబ్ల్యుఐడిసి డిఈ రమణారెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యేగేశ్వరి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ కనకరాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గండి పూడిక పనులు

ప్రజాశక్తి-పుట్లూరు

సుబ్బరాయుడు సాగర్ నుంచి పుట్లూరు చెరువుకు వస్తున్న హెచ్ఎల్‌సి కాలువకు సోమవారం సాయంత్రం గండిపడింది. అప్రమత్తమైన అధికారులు గండిపూడ్చివేత పనులను మొదలు పెట్టారు. హెచ్ఎల్‌సి ఈఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఎస్సీ రాజశేఖర్, డీఎస్పీ భాస్కర శర్మ, డిఈ చంద్రశేఖర్, ఎఇ నాగేశ్వర్‌రెడ్డి, ఆర్డీవో కేశవ నాయుడు, తహశీల్దార్ శేషారెడ్డిలు పరిశీలించారు. పనులను వేగవంతంగా చేసి త్వరితగతిని గండిని పూడుస్తామని అధికారులు తెలిపారు. కందికాపుల సర్పంచి శివరామయ్య, కోమటికుంట్ల కులశేఖర్ రెడ్డిలు గండి ప్రాంతాన్ని పరిశీలించారు.



గండిని పూడుస్తున్న కూలీలు, పర్యవేక్షిస్తున్న అధికారులు

వసతిగృహాల మరమ్మతులను వేగవంతం చేయండి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వసతిగృహాల నిర్మాణం, మరమ్మతు పనులను వేగవంతం చేసి వచ్చే సంక్రాంతిలోపు పూర్తి చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం పాఠశాల విద్యా శాఖకు సంబంధించిన విద్యా, అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సాంఘిక సంక్షేమ శాఖల పరిధిలోని హాస్టళ్లకు డిస్టిక్ మినరల్ ఫండ్ ద్వారా జిల్లాకు రూ.1.12 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. పది హాస్టళ్లో పనులు పూర్తయ్యాయని, మిగిలిన ఒకదాన్నీ పూర్తి చేసి ప్రజా ప్రతినిధులతో ప్రారంభోత్సవం చేయించాలన్నారు. మరమ్మతు పనులకు సంబంధించి విడుదలైన నిధులను సద్వినియోగం చేసుకుని నెలాఖరు నాటికి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వసతి గహాల వద్ద నిఘా ఏర్పాటల్లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని, వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని వసతి గహాలలో ట్యూటర్లను రెండు వారాలలోపు నియమించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, ఏపీఎం నాగరాజు, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, మైనారిటీ వెల్ఫేర్ జిల్లా అధికారి రామ సుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్, డిటిడబ్ల్యూఒ అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి యుటిఎఫ్ మోడల్ పేపర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి యూటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన మోడల్ పేపర్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్‌లను డిఇఒ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యా రంగం, ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ పోరాటం చేస్తూనే విద్యార్థులకు ఉపయోగకరమైన పది పరీక్షా మోడల్ పేపర్‌లను ప్రతి యేడాది తీసుకురావడం అభినందనీయం అన్నారు. మోడల్ పేపర్ రూపకల్పనలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు తయారు చేస్తుంటారని తెలిపారు. అతి తక్కువ ధరకు తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు ఉండేలా మోడల్ పేపర్‌లు తయారు చేసి అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఉపయోగకరమైన ఈ కార్యక్రమం తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య మాటాలడుతూ మోడల్ పేపర్‌లోని ప్రశ్నలు 80 శాతం పైగా పబ్లిక్ పరీక్షల్లో వస్తున్నాయని, వీటిని చదువుకుని విద్యార్థులకు పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఒ కార్యాలయం ఏడి కృష్ణయ్య, సూపరిన్‌టెన్‌డెంట్ ఆదినారాయణ, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు సరళ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటి కన్వీనర్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, నాగేంద్ర, వివిధ మండలాల నాయకులు రాజేంద్ర, జిలాన్, పవన్‌కుమార్, గంగాధర్, మహమ్మద్ గౌస్, సిద్దన్న, శ్రీరాములు, ఇక్బాల్, ముత్యాలప్ప, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ మోడల్ పేపర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఒ, యుటిఎఫ్ నాయకులు

కేంద్ర మంత్రిని కలిసిన అనంత ఎంపి అంబికా

ప్రజాశక్తి-అనంతపురం

ట్రైబల్ అఫైర్స్ కేంద్ర మంత్రి జువల్‌ఓరంను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా రాష్ట్రంతోపాటు జిల్లాలో షెడ్యూల్ ట్రైబ్ ప్రజలు పడుతున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అంతేగాకుండా గిరిజన సంక్షేమ శాఖలో అమలు చేయాల్సిన కేంద్ర పథకాలు, కార్యక్రమాలకు నిధులు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై చర్చించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో వాల్మీకి, బోయలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కూటమి నేతృత్వంలోని ఎపి రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి, బోయను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు విస్తృతంగా ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్ర జాబితాలో చేర్చడంలో జాప్యం జరుగుతోందన్నారు. ఫలితంగా వాల్మీకి, బోయలు ఆర్థికంగా, విద్య, ఉద్యోగపరంగా నష్టపోతున్నారన్నారు. కావున త్వరతిగతిన కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయంతో వాల్మీకి, బోయను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.




కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

మెడికల్ కాలేజీలో ట్యూటర్ల పోస్టుల రద్దును ఆపాలి

ఎమ్మెల్యే దగ్గుపాటికి సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న వైద్య కళాశాలలో ఒకేసారి 33 ట్యూటర్ పోస్టులను రద్దు చేయడంపై సిపిఎం జిల్లా కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని కోరుతూ మంగళవారం నాడు రోడ్లు, భవనాల శాఖ విశ్రాంతి భవనంలో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌వి.నాయుడు, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అనంతపురం అర్బన్ ఎంఎల్‌ఎ దగ్గుపాటి ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆసుపత్రికి అనుబంధంగా 100 ఎంబిబిఎస్ సీట్లతో కళాశాలను ప్రారంభించారన్నారు. క్రమంగా 200 సీట్లకు పెంచారన్నారు. అయితే వీటికి అనుగుణంగా సిబ్బందిని పెంచకపోవడం పెద్ద సమస్యగా ఉందన్నారు. 2004 తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను సెమీ అటానమస్ చేయాలని ప్రయత్నం చేసినప్పుడు అనంతపురం జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులందరూ పెద్ద ఎత్తున పోరాటం చేసి దానిని తిప్పికొట్టినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి 560 పడకల కేటాయింపు మాత్రమే ఉందన్నారు. ఈ పరిమితి సిబ్బందితోనే 1200కు పైగా ఇన్ పేషెంట్స్, రోజుకు 2500కు పైగా అవుట్ పేషెంట్స్‌కు సేవలు అందిస్తున్నారని తెలిపారు. వీటిని 1200 పడకలకు పెంచి వైద్యులను సిబ్బందిని కేటాయించే విధంగా చర్యలు తీసుకోల్సి ఉందన్నారు. దీనికి తోడు ట్యూటర్ పోస్టుల రద్దు పై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే స్పందించాలని కోరారు. మెడికల్ కాలేజీ ఉనికికే ప్రమాదకరంగా 33 ట్యూటర్ పోస్టులను రద్దు చేయడంపై మంత్రి తన వైఖరి స్పష్టం చేయాలన్నారు. అనంతపురం మెడికల్ కాలేజీలో ప్రస్తుతం ఉన్న ట్యూటర్‌లను కర్నూలు ఆసుపత్రికి 22 మందిని, తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి కి 8 మందిని బదిలీ చేయడం సరికాదన్నారు. అనంతపురం వైద్య కళాశాలలో 83 ట్యూటర్ పోస్టులు ఉండగా 200 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయన్నారు. వీరు వైద్య కళాశాలలో చదువు చెబుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేస్తున్నారని తెలిపారు. ఈ పోస్టులు రద్దు చేయడంవల్ల ఆసుపత్రిలో వైద్య సేవలు తగ్గి రోగులకు అందించే వైద్య చికిత్సలపై ప్రభావం పడుతుందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించి పునర్విభజన పేరుతో ఇతర ప్రాంతాలకు తరలించిన 33 ట్యూటర్ పోస్టులను వెనక్కి తెప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య కళాశాలలో 200 ఎంబిబిఎస్ సీట్లుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

మండల పరిధిలోని పులగుట్టపల్లి, నెలగొండ గ్రామాల మధ్యలో ఆక్రమణకు గురైన చెరువు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆమేరకు మంగళవారం మండల పరిధిలోని నెలగొండలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్‌డిఒ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నెలగొండ, పులిగుట్టపల్లి గ్రామాల మధ్యలో ఉన్న చెరువును అన్యాక్రాంతం నుంచి కాపాడాలన్నారు. అదేవిధంగా అటవీ భూముల్లోకి గొర్రెలు, మేకలు ,పశువులు మేపడానికి వెళ్తున్న వారిని ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. గొర్రెలు, మేకలు కూడా మేపుకోవడానికి అనుమతులు లేకపోతే కాపరుల పరిస్థితి ఏంటని నిలదీశారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మారుతీప్రసాద్, కసాపురం రమేష్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

బాకీ చెల్లించాలని అడిగితే..100కు ఫిర్యాదులా..?



విలేకరులతో మాట్లాడుతున్న షబ్బీర్ (ఘోరా)

ప్రజాశక్తి-తాడిపత్రి

ఇచ్చిన బాకీ చెల్లించాలని అడిగితే.. బంధించారని 100కు డయల్ చేసి తమపై ఫిర్యాదు చేస్తే ఎలా అని పట్టణానికి చెందిన షబ్బీర్ (ఘోరా) తెలిపారు. మంగళవారం తాడిపత్రిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ గతంలో జావిద్ మీడియా ముఖంగా మాట్లాడిన మాటలకు సమాధానం చెప్పానన్నారు. బాకీ వసూళ్ల నిమిత్తం ఇంటి దగ్గరికి వెళ్తే జావిద్ మరదలు ఇంటిని స్వాధీనం చేస్తున్నట్లు స్వయానా లేక రాసి ఇచ్చారని వివరించారు. ఇంతవరకూ తాడిపత్రి ఇంటి వద్దనే అడిగామని, స్పందన లేనందున అనంతపురంలోని ఇంటి వద్దకు వెళ్లి డబ్బులు అడుగుతామని తెలిపారు. ఘోరాకు డబ్బులు ఇచ్చానని ఫేక్ డాక్యుమెంట్స్ పంపించి రూ.9లక్షలు మాత్రమే బాకీ అనడం సరైనది కాదన్నారు. పోలీసుల ముందు వాస్తవాలు చూపాలని డిమాండ్ చేశారు. జావిద్ ట్రాన్స్‌పోర్ట్‌లో తన లారీలకు రావాల్సిన బాడుగ డబ్బులు విషయం తేల్చమని అడుగుతుంటే పార్టీకి ఆపాదించడం సరైంది కాదన్నారు. తనకు రావాల్సిన బాడుగ విషయమై లారీ అసోసియేషన్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తానన్నారు. అలాగే తనకు ఇవ్వాల్సిన బాకీ ఇవ్వమని అడుగుతుంటే 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తున్నారని.. ఈ విషయంపై త్వరలో ఎస్పీని ఆశ్రయించి న్యాయం చేయాలని కోరనున్నట్లు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో 'పిఆర్ఆర్' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థిని సన్మానిస్తున్న 'పిఆర్ఆర్' సిబ్బంది

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని పల్లె రఘునాథ్‌రెడ్డి (పిఆర్ఆర్) ఎంబిఎ కళాశాల విద్యార్థులు అథ్లెటిక్స్‌లో ప్రతిభను చాటారు. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అథ్లెటిక్స్ మెన్ ఛాంపియన్ షిప్‌లో పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న జై సాయి, సుభాష్ రెండు బంగారు పతకాలు, రెండు రజత పతకాలు, ఒక కాంస్య పతకం సాధించాడు. అలాగే త్రివేణి అనే విద్యార్థిని జావిలిన్ త్రోలో కాంస్య పతకాన్ని సాధించింది. దీంతో పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాల యజమాని పల్లె వెంకట కృష్ణకిషోర్‌రెడ్డి, క్యాంపస్ ఇన్‌ఛార్జి సంతోష్‌కుమార్‌రెడ్డి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే స్థానిక పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసన్నకుమార్ అధ్యక్షతన మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఐ కౌలుట్లయ్యకు సన్మానం



సిఐ కౌలుట్లయ్యను సన్మానిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

ప్రజాసంఘా నాయకులు, భారతీయ భీమ్‌సేన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ కౌలుట్లయ్యను ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా శాలువాతో సత్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈసందర్భంగా జైభీమ్ రామాంజనేయులు మాట్లాడుతూ సిఐగా కౌలుట్లయ్య బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి శింగనమల, నార్పల, గార్లదిన్నె మండలాల్లో శాంతిభద్రతలు పరిరక్షణకు ఎనలేని కృషి చేస్తున్నారు. అలాగే ప్రజలు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పామిడి సాకే ఓబులేష్, డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు హెచ్‌కె.నాగరాజు, బిబిఎస్ నియోజవర్గ నాయకులు కనంపల్లి రమేష్, కల్లూరు సురేష్‌బాబు, పామిడి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాలు మేరకు నియోజవర్గ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి ఆధ్వర్యంలో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం పలువురి నుంచి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా డీలర్ సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ కార్డుతో రూ.5లక్షల బీమా సౌకర్యం, విద్య, ఉపాధి కోసం సహాయ సహకారాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, గోపాలకృష్ణ, సునీల్‌కుమార్, లక్ష్మీదేవి, సావిత్రి, శకుంతల, ప్రవీణ్, లక్ష్మయ్య, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకుల సేవాసంఘం కార్యాలయం ప్రారంభం



కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సంఘం నాయకులు

ఉరవకొండ : పట్టణంలో ఏర్పాటు చేసిన ఎపి ఎరుకుల సేవాసంఘం నియోజకవర్గ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ నారాయణస్వామి, సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్, లాయర్ వివై.మూర్తి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సాకే పురుషోత్తం, నియోజవర్గ ప్రెసిడెంట్ వసంత్, వీరేంద్ర, వీరేష్, గోవిందు, చిన్న వీరేష్, సత్యప్ప, శేషాద్రి, సుబ్బరాయుడు, శంకరయ్య, చిన్న రవి, ఎరుకుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



కార్మికులను సన్మానిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-శింగనమల

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సిఇఒ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఇళ్ల నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకోవాలన్నారు. అనంతరం వర్మీకంపోస్టు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నిర్మలాకుమారి, వెంకటలక్ష్మి, ఇఒఆర్‌డి నాగభూషణ్‌రెడ్డి, ఎఒ అనిల్‌కుమార్, స్వచ్ఛభారత్ మండల్ రీసోర్స్ కో ఆర్డినేటర్ పంచాయతీ కార్యదర్శులు లీలాదేవి, ఓబిరెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంలో వక్తలు



అనంతపురంలో మాట్లాడుతున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

మానవ హక్కులపై గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ సూచించారు. మంగళవారం ప్రజా మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక లలితా కళా పరిషత్‌లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషికి జీవించే హక్కు, మాట్లాడే హక్కు, ప్రశ్నించే హక్కు వంటి ఎన్నో రకాల హక్కులు ఉన్నాయన్నారు. వీటన్నింటిని కాపాడుకోడానికి మానవ హక్కుల ఆవశ్యకత ఎంతో అవసరమన్నారు. ఈ సమయంలో 'అవర్ రైట్స్, అవర్ ఫ్యూచర్, రైట్ నౌ' అనే గొప్ప థీమ్‌తో మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. మానవ హక్కులపై విద్యార్థుల నుంచి సీనియర్ సిటిజన్స్ వరకూ అందరు అవగాహన పెంచుకుని, పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన ఉత్తమ క్రీడాకారులకు మెమొంటోలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా మానవ హక్కుల కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు జె.నాగేంద్ర, జాతీయ మహిళా అధ్యక్షులు లావణ్య పాలగడి, కర్ణాటక రాష్ట్ర ప్రజా మానవ హక్కుల కమిటీ అధ్యక్షులు వెంకట చలమయ్య, సౌత్ ఇండియా గౌరవ అడ్వైజర్ శ్రీధర్, మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ షేక్ నిజాం పాల్గొన్నారు.

అనంతపురం : రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కురుగుంట ఉమ్మడి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు భానుజా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్, జిల్లా మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ మహబూబ్‌బాషా, డిఆర్‌డిఎ ఎపిఎం భాస్కర్‌నాయుడు, వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శాంతామణి, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘురామమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగం వివిధ రకాల రాజకీయ, చట్టబద్ధ, పౌర మొదలైన హక్కులను కల్పించిందన్నారు. వాటిపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు లక్ష్మీనారాయణ, బాబు, దేవదాసు, రఘు, హరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణ, నాగప్ప, కోదండరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కెయులో ఫీజుల వేధింపులు ఆపాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఫీజులు వేధింపులు ఆపాలని ంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్‌కెయులో కొందరి అధికారుల తీరుతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందుకు నిదర్శనం న్యాయశాస్త్ర విభాగంలో చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజుల స్లిప్పులను స్వీకరించకపోవడమే అన్నారు. ఫీజుల విషయంలో నెల క్రితం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని, పెండింగ్‌లో ఉన్న వసతి దీవెన, విద్యాదీవెన నిధుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా ఎస్‌కెయు అధికారులు బేఖాతరు చేస్తూ హాస్టల్ ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం బాధాకరమన్నారు. వాస్తవంగా రెండేళ్లుగా విద్యార్థులకు రావాల్సిన వసతి దీవెన నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ విషయంపై మంగళవారం న్యాయశాస్త్ర విద్యార్థులు వంశీ, మోహన్, చంద్రానాయక్, తదితర విద్యార్థులు వైస్ ఛాన్సలర్ అనిత కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ నిధులతో నడిచే విశ్వవిద్యాలయమే ఫీజుల కోసం వేధిస్తే యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాల సంగతేంటన్నారు. తక్షణమే పరీక్ష ఫీజులు చెల్లించిన విద్యార్థుల స్లిప్పులను తీసుకోవాలని, లేకపోతే విద్యార్థులతో కలిసి నిరాహార దీక్షలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యాన శాఖ అధికారిణి మౌనిక



మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారిణి మౌనిక

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న 90 శాతం సబ్సిడీతో ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారిణి మౌనిక సూచించారు. మంగళవారం రాయదుర్గం మండల పరిధిలోని రాతిబావివంక గ్రామంలో సబ్సిడీ పథకాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీనీ, మామిడి, జామ, బొప్పాయి, నేరేడు, డ్రాగన్ ఫ్రూట్స్, అంజూర్ వంటి పంటల పెంపకానికి ఉద్యాన శాఖ ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా సూక్ష్మ నీటిపారుదల పథకం కింద 90శాతం సబ్సిడీతో రైతులకు మంజూరు చేస్తోందన్నారు. కాగా రబీలో పంటలు సాగు చేసిన రైతులు బీమా ప్రీమియంను ఈనెల 15వతేదీలోగా చెల్లించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాకేంద్రం సిబ్బంది నాగరాజు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండలవ్యాప్తంగా రబీలో సాగు చేసిన పంటలను ఈనెల 15వతేదీ లోపల బీమా చేయించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి కృష్ణతేజ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 నుంచి 50 శాతంతో అమలు చేస్తున్న ఎంఐడిహెచ్, ఆర్‌కెవివై, ఫారంపాండ్లు, ప్యాక్‌హౌసులు తైవాన్స్ ప్రేయర్లను ఎస్సీ, ఎస్టీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ



ర్యాలీగా ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న వెళ్తున్న రాష్ట్ర నాయీ బ్రాహ్మణులు

ప్రజాశక్తి-శింగనమల

రాష్ట్రంలో నాయీబ్రాహ్మణులకు పెద్దపీట వేసిన ఘనత టిడిపికే దక్కుతుందని రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌లో ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. ముందుగా వాయిద్య కళాకారులు త్యాగరాజు సంకీర్తనలు ఆలపిస్తూ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా కమ్యూనిటీహాల్‌కు చేరుకుని నూతనంగా నియమితులైన రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ కో ఆపరేటివ్ ఫెడరేషన్ ఏర్పాటు చేసింది టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. తర్వాత ఫెడరేషన్‌ని కార్పొరేషన్‌గా మార్చి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. అంతేగాకుండా ప్రముఖ దేవాలయాల్లో నాయీబ్రాహ్మణులను ఒక్కరిని పాలక మండలి సభ్యులుగా నియమించడంతోపాటు ఆలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25వేలు కనీస వేతనం ఇచేందుకు చంద్రబాబు నిర్ణయించడం సంతోషకరమన్నారు.

అనిల్‌కుమార్‌పై దాడి అమానుషం

రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

ఇగుడూరు గ్రామంలో రైతుసంఘం సభ్యుడు అనిల్‌కుమార్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రామకృష్ణుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇగూడూరులో మొలకల రమణయ్యతోపాటు మరో ముగ్గురు కలిసి రైతుసంఘం సభ్యుడైన అనిల్‌కుమార్‌పై చాకుతో దాడి చేసి హత్య చేసే ప్రయత్నం చేశారన్నారు. అలాగే అనిల్‌కుమార్ అమ్మ కామాక్షమ్మ చేయి విరగొట్టారన్నారు. అయినా పోలీసులు వారిపై కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్ తండ్రి ఈశ్వరయ్య, తల్లి కామాక్షమ్మ పాల్గొన్నారు.

మిరపలో సస్యరక్షణపై అవగాహన

ఉరవకొండ : మిరప పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై మంగళవారం మండలంలోని నెరిమెట్ల గ్రామంలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆయిల్ ఫాం సాగు పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ యుగంధర్, మండల ఉద్యాన శాఖ అధికారి నెట్టికంట్టయ్య, ఆత్మా ఎటిఎం కిన్నెర, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోండి

జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ



రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

ప్రజాశక్తి-గార్లదిన్నె

మండల పరిధిలోని కల్లూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ కోరారు. ఈమేరకు మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర రూ.2300తో వరిపంటను కొనుగోలు చేస్తోందన్నారు. కావున రైతులు బయట వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి విక్రయించుకోవాలన్నారు. ఇకపోతే రైతులకు రానున్న మూడు రోజుల్లో వర్షాల కారణంగా రోడ్లపైన ఆరబెట్టిన వరిధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ, సహాయ సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, మార్కెట్ యార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-యల్లనూరు

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని ఎంపిడిఒ వాసుదేవరెడ్డి సూచించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మండల పరిధిలోని కూచివారిపల్లి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తర్వాత మరుగుదొడ్ల వినియోగంపై కలిగే లాభాలు, వినియోగించకపోతే కలిగే నష్టాలను కళాజాత ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పి.నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుప్రజా, స్వచ్ఛ భారత్ కో.ఆర్డినేటర్ గోపాల్, ఎంపిటిసి యల్లప్పనాయుడు, ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు, గ్రామపెద్దలు వేణుగోపాల్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి నర్మద, క్లాప్ మిత్రలు, ఏకో సంస్థ రామంజినేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి



ప్రతిభ కనబరిచిన విద్యార్థి

గుంతకల్లు : ఎపి సైన్స్ సిటీ, విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కౌశల్-2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలకు గుంతకల్లులోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ పురపాలక ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి జ్వాలా సందీప్ రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థి ఈనెల 6న జరిగిన జిల్లాస్థాయి పరీక్షలలో విజేతగా నిలిచి 30న విజయవాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడితోపాటు కోఆర్డినేటర్ తాజున్‌బీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

సీనియర్ జర్నలిస్టు మల్లికార్జున మృతికి పలువురి సంతాపం



మల్లికార్జునకు నివాళులర్పిస్తున్న నాయకులు

అనంతపురం : సీనియర్ జర్నలిస్ట్ వడ్ల మల్లికార్జున (60) మృతికి పలువురు సంతాపం తెలిపారు. మల్లికార్జున అనారోగ్యంతో సోమవారం రాత్రి అనంతపురంలోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. విషయం తెలుసుకున్న పలు పార్టీ నాయకులు, జర్నలిస్టులు మంగళవారం నగరంలోని రెవెన్యూ కాలనీ సమీపంలో ఉన్న షిర్డీనగర్‌లోని స్వగృహంలో మల్లికార్జున పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సీనియర్ జర్నలిస్ట్ కెపి.కుమార్, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ, సీనియర్ జర్నలిస్టు రఘురామారావు, దాసన్న, తదితరులు ఉన్నారు.

రైతులను మోసం చేసిన ప్రభుత్వాన్ని నిలదీద్దాం

ఉరవకొండ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫమైన కూటమి ప్రభుత్వాన్ని నిలదీద్దామని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ముఖ్యంగా అన్నదాతలను నట్టేట ముంచాడన్నారు. అన్నదాత సుఖీభవ పథకం పేరుతో ప్రతిరైతుకూ పెట్టుబడి సాయం రూ.20వేలు ఇస్తామన్న చంద్రబాబు ఆ ఊసే లేకుండా చేశాడన్నారు. దీంతో రైతుల గొంతుకగా ప్రభుత్వాన్ని నిలదీద్దామనే ఉద్దేశ్యంతో వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 13న అనంతపురంలో నిరసన తెలపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా వైసిపి శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ బ్రహ్మయ్య

శింగనమల : సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా ఎన్నికల సమయంలో అధికారులు తీసుకోవాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఒ నిర్మలకుమారి, మైనర్ ఇరిగేషన్ ఎఇఇ సురేంద్ర, ఎఇ సాయినాథ్, డిప్యూటీ తహశీల్దార్ ప్రకాష్‌రావు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పునీత్‌కుమార్, ఎఒ ఎన్.అన్వేష్‌కుమార్, ఎపిఒ శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఎంఇఒ నరసింహరాజు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదుకు రూ.50వేల విరాళం



ఎమ్మెల్యే దగ్గుపాటికి రూ.50వేలు అందజేస్తున్న పరమేశ్వర్

అనంతపురం రూరల్ : అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదు కోసం రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ మంగళవారం రూ.50వేల విరాళం అందజేశారు. ఈమేరకు సంబంధిత మొత్తాన్ని అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు అందించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

స.హ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో మంగళవారం సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సమాచార హక్కు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పిఐఒ, ఎపిఐఒలకు సమాచార హక్కు చట్టం అమలు, దరఖాస్తుల స్వీకరణ వంటి వాటిని వివరించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వరరావు, మేనేజర్ సతీష్‌కుమార్, సమాచార ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు లాల్యానాయక్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు రాయల కొండయ్య, మల్లిఖార్జున, వరప్రసాద్, పిజి నల్లప్ప, సత్యనారాయణ, సిరిశాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-యాడికి

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కమలపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు లెప్రసీపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారా మెడికల్ అధికారి రామచంద్ర మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్లలో స్పర్శ లేకపోవడం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతివేళ్లు, కాలు వేళ్లు వంకర తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామ్‌ప్రసాద్‌గౌడ్, ఎఎన్ఎం జీనత్, ఎంఎల్‌హెచ్‌పి భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్త సావిత్రి, ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ పీడీ వనజా అక్కమ్మకు అభినందనలు

బ్రహ్మసముద్రం : ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌గా నియమితులైన వనజా అక్కమ్మకు మండలంలోని సూపర్‌వైజర్లు రామాంజినమ్మ, ఖాసింబితోపాటు అంగన్వాడీలు అభినందనలు తెలిపారు. వనజ అక్కమ్మ ఐసిడిఎస్ ప్రాజెక్టు కంబదూరులో సిడిపిఒగా విధులు నిర్వహిస్తూనే ప్రస్తుతం జిల్లా ఐసిడిఎస్ పీడీగా ఎన్నికైంది. దీంతో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఫోన్ ద్వారా వనజాఅక్కమ్మకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

వృద్ధురాలు ఆత్మహత్య



మృతిచెందిన లక్ష్మీదేవి

గుత్తి : మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (65) కొన్నాళ్లగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆ బాధను భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో వాస్మోల్ తాగి అపస్మారక స్థితికి చేరుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు లక్ష్మీదేవి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

శివారు కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణ శివారు కాలనీల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు పట్టణంలోని కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ రామును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20ఏళ్లలో పట్టణం నలుమూలలా విస్తరించి పలుకాలనీలు ఏర్పడ్డాయన్నారు. అయితే ఆయా కాలనీల్లో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు మున్సిపాలిటీకి వేలకువేలు పన్నులు చెల్లిస్తున్నారు తప్ప మౌలిక వసతులకు నోచుకోవడం లేదన్నారు. ప్రధానంగా సిఐటియు కాలనీ, ద్వారకానగర్, అల్లీపీరా కాలనీ, రామిరెడ్డి కాలనీ, సాయిబాబా గుడి ప్రాంతం, ప్రశాంతి నగర్, పోటర్ లైన్, శ్రీనివాస నగర్, కసాపురం రోడ్డు, సాయినాథ్‌గౌడ్ కాలనీ, నాయీబ్రాహ్మణ కాలనీ, అంజలి నగర్, బెస్త కాలనీ, ఎస్ఎస్‌జిఎస్ కళాశాల వెనుక ప్రాంతం, మైనార్టీ కాలనీ, సిద్ధార్థ నగర్, సంతోష్ నగర్, భీమిరెడ్డి కాలనీ, ఎర్రచెరువు కాలనీ, ధోనిముక్కల రోడ్డు పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, మంచినీటి పైప్‌లైన్లు, మురికి కాలువలు, విద్యుత్ స్తంభాలు, వీధిదీపాలు వంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, జగ్గిలి రమేష్, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్లా, రాము నాయక్, తిమ్మప్ప, షాషా, సూరి, మల్లికార్జున, ఈరన్న, రాము, నాగరాజు, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

ఉరవకొండ : గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారిణి పావని సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, వారి సహాయకులకు అమిద్యాలకు చెందిన జిన్నా అబ్దుల్లా కుమారులు నబీరసూల్, శర్మస్‌వలి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, ఎంపిహెచ్ఎస్‌లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్‌నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల, గూగూడు సర్పంచులకు సన్మానం



సర్పంచును సన్మానిస్తున్న అధికారులు

నార్పల : జిల్లాకేంద్రంలోని గ్రామీణ నీటిపారుదల శాఖ కార్యాలయంలో నార్పల మేజర్ పంచాయతీ సర్పంచు సుప్రియ, గూగూడు సర్పంచు రమణకుమారిని మంగళవారం ఘనంగా సత్కరించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకూ జిల్లావ్యాప్తంగా జరిగిన ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవాల్లో నార్పల మేజర్ పంచాయతీ సర్పంచి మన్నీల సుప్రియ, గూగూడు సర్పంచి రమణకుమారి వారి వారి పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల వాడుకంపై అవగాహన కల్పించినందుకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ సురేష్, ఇఇ మురళీధర్‌రావు, డిఇ శ్రీరాములు, నార్పల మండల ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్ జనార్ధన్, జిల్లా కోఆర్డినేటర్లు సునీత, అనంత్, సాయినాథ్, జ్యోతి, ఎస్ఇ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి రెవెన్యూ పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాల పరిష్కారమే అజెండాగా రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్‌డిఒ కేశవనాయుడు, అనంతపురం రూరల్ తహశీల్దార్ మోహన్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : మండల పరిధిలోని పాలవాయి గ్రామంతోపాటు శెట్టూరు మండలం ములకలేడులో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన నల్లప్ప రహదారి సమస్యపై విన్నవించారు. ఇందుకు స్పందించిన తహశీల్దార్ భాస్కర్ నేరుగా రస్తా వద్దకు చేరుకుని మరో బాధితురాలు అంజినమ్మతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

పుట్లూరు : మండల పరిధిలోని గాండ్లపాడు రెవెన్యూ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 12 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శేషారెడ్డి

రెవెన్యూ సదస్సుల్లో నాయకులు, అధికారులు



కళ్యాణదుర్గం మండలంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

తెలిపారు. వీటిలో రెండు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : రైతులు, ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఒ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో ఉన్న సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీదేవి, ఎంపిటిసి చిన్న వీరన్నగౌడ్, ఇఒ కురుబ నాగేంద్రుడు, విఆర్‌ఒలు వెంకటరాముడు, టి.సురేంద్ర, రఫీ, కిషోర్, సుధాకర్‌రెడ్డి, పక్కీరప్ప, వెలుగు సీసీ రంగనాయకులు, టిడిపి నాయకులు ఎ.గోవర్ధన్‌గౌడ్, వెంకటశివుడు, కాశిరెడ్డి, వైసిపి నాయకుడు ఉపేంద్రరెడ్డి,



కామారుపల్లిలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్వాగతం పలుకుతున్న నాయకులు

విఆర్‌ఎలు సుధాకర్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : ప్రభుత్వ రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ సి.షర్మిల తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒ నగేష్, విలేజ్ సర్వేయర్ చంద్ర, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, గ్రామపెద్దలు, రాజవలి, తిప్పేస్వామి, వన్నూరుస్వామి, సోము, నక్కలపల్లి సర్పంచి రామిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు

యల్లనూరు : మండల పరిధిలోని గొడ్డుమర్రి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ రాజా రైతులు, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా ఈనెల 6వతేదీన మేడికుర్తిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఫారెస్టు, దేవాదాయ శాఖ అధికారులు గౌర్హాజరయ్యారు. ఈ విషయంపై ప్రజాశక్తి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన ఆయా శాఖల అధికారులు గొడ్డుమర్రి సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారిణి మంజులవాణి, దేవాదాయ అధికారి మోహన్‌రెడ్డి, ఆర్ఐ నారాయణమ్మ, విఆర్‌ఒ నాగముని, మండల సర్వేయర్ షర్వాణి, సర్పంచి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని వేపరాలలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ నాగరాజు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.



గుత్తిలో వినతులను స్వీకరిస్తున్న అధికారులు



యల్లనూరు మండలం గొడ్డుమర్రి సభలో పాల్గొన్న అధికారులు

ఈక్రాప్ నమోదు చేసుకోండి

ప్రజాశక్తి-అనంతపురం

రబీలో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి జె.శశికళ సూచించారు. మంగళవారం అనంతపురం రూరల్ పరిధిలోని కొడిమి, నరసనాయునికుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు ఈనెల 15వతేదీలోపు పంటల బీమాకు సంబంధించిన ప్రీమియం సొమ్మును చెల్లించుకోవాలన్నారు. అనంతరం కంది పంటను ఆశించే పురుగులు, తెగుళ్లపై రైతులకు వివరించారు. కాగా ట్రాక్టర్లు, పనిముట్లు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన విస్తరణాధికారి ఎం.రామాంజినేయులు, వ్యవసాయ విస్తరణాధికారి బి.మురళీకృష్ణ, రైతు సేవాకేంద్రం సహాయకులు రాజేశ్వరి, టిడిపి నాయకులు నాగేంద్ర, ప్రసాద్, హనుమంతు, కె.హనుమంతు, అశ్వర్థ, ఈశ్వరయ్య, రామాంజినేయులు, జెడ్‌బిఎన్‌ఎఫ్ మాధవి, శివ నాగమణెమ్మ, అరుణ, పుష్పాంజలి పాల్గొన్నారు.

యాడికి : మండల పరిధిలోని పి.వెంగన్నపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు మాట్లాడుతూ జొన్న, పప్పుశనగ పంటలు సాగు చేసిన రైతులు ఈనెల 15వతేదీలోపు ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియం చెల్లించుకోవాలని కోరారు. అనంతరం పప్పుశనగ పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్‌బాషా, గ్రామ వ్యవసాయ అధికారి

'పొలం పిలుస్తోంది'లో అధికారులు



శింగనమలలో మాట్లాడుతున్న ఎఒ అన్వేష్‌కుమార్

త్రిపుర, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి గిరిబాబు, రైతులు పాల్గొన్నారు.

శింగనమల : మండల పరిధిలోని ఆకులేడు రైతు సేవాకేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి అన్వేష్‌కుమార్ మాట్లాడుతూ రబీలో పంటలు సాగు చేసిన రైతులు ఈనెల 15వతేదీలోపు ఫసల్ బీమా ప్రీమియంను చెల్లించుకోవాలన్నారు. కాగా ప్రభుత్వం ఆధ్వర్యంలో కల్లూరు వద్ద ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం



పుట్లూరు మండలంలో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు



అనంతపురం రూరల్‌లో మాట్లాడుతున్న ఎఒ జె.శశికళ

చేసుకోవాలన్నారు. ఈ సెంటర్‌లో క్వింటా వరి రూ.2300 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పామిడి : మండలంలోని జి.కొట్టాల, కాలాపురం గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారిణి లీనా వసుంధర ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రబీ సాగుపై సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ శ్రీనివాసరావు, విహెచ్ఎ చిరంజీవి, విఎస్ఎ నారాయణస్వామి, ఎంపిఇఒ రామాంజనేయులు, బీమా కంపెనీ ప్రతినిధులు, ఆయా గ్రామాల రైతులు, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, సంజీవరెడ్డి, నాగిరెడ్డి, నారపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : ప్రస్తుతం కంది పంట పూత, పిందె దశలో ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారిణి కాత్యాయిని సూచించారు. మంగళవారం మండలంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మండలంలో దాదాపు 2395 ఎకరాల్లో కంది సాగు చేశారన్నారు. ప్రస్తుతం కంది పంట పూత, పిందె దశలో ఉన్నందున మరూక మచ్చల పురుగు ఆశించే ప్రమాదం ఉందన్నారు. నివారణకు మందులు పిచికారి చేసుకోవాలని కోరారు.